ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
మంగళవారం 18 జూన్ 2019



# వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్‌పై సదస్సు




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రామలింగరాజు

**జేఎన్టీయూకే, జూన్ 17:** కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలోని వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి తిరిగి వినియోగించుకునేలా చర్యలు చేపట్టనున్నట్లు ఉప కులపతి ప్రొఫెసర్ ఎం.రామ లింగరాజు తెలిపారు. వర్సిటీలోని వీసీ సమావేశ హాల్లో రీసైక్లింగ్‌పై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియన్ టుబాకో కంపెనీ అనుబంధ సంస్థ వెల్‌బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్(డబ్ల్యూఓడబ్ల్యూ) ద్వారా వ్యర్థ పదార్థాలను శుద్ధి చేసి తిరిగి ఉపయోగించే విధానాన్ని ఐటీసీ సీనియర్ మేనేజర్ ఉమాకాంత్ ఎస్‌పీసీ కన్సల్టెంట్ రమేష్, సమన్వయకర్త హేమమహేశ్వరి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ విధానం ద్వారా వసతిగృహాలు తదితర ప్రదేశాల్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ శాంతిప్రభ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంత వ్యాసాలకు ఆమోదం

**జేఎన్టీయూకే, జూన్17:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు హెచ్.రాజశేఖర్, ఎస్.విజయఆనంద్ సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోదముద్ర లభించినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు తెలిపారు. రాజశేఖర్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు ఈసీఈ విభాగంలోనూ విజయఆనంద్‌కు ఈఈఈ విభాగంలోను లభించాయన్నారు.

# నానో మెటీరియల్స్‌పై ఆధునిక పద్ధతుల్లో శిక్షణ

**జేఎన్టీయూకే, జూన్7:** ఆధునిక వెల్డింగ్, నానోమెటీరియల్స్ అంశాలలో ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇచ్చేందుకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని జేఎన్టీయూకే ఓఎస్‌డీ ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్ చెప్పారు. వర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, భువనేశ్వర్‌లోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ మాన్యుఫ్యాక్చరింగ్ వెల్డింగ్ అనే అంశంపై టెక్విప్ 3 నిధుల సహాయంతో ఈనెల 22వ తేదీ వరకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఓఎస్‌డీ రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రోగ్రాంకు హాజరు కావడం ద్వారా నూతన కోర్సులను నేర్చుకోవడం ఎంతో సులువుగా ఉంటుందన్నారు. అధ్యాపకులకు పరిశోధక విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాన్ని అందిస్తాయని సూచించారు. కార్యక్రమంలో యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సుబ్బారావు డాక్టర్ పి.ఎస్.రావు పాల్గొనగా డాక్టర్ మీరాసాహెబ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డాక్టర్ లింగరాజు, వరప్రసాద్, ప్రమోద్‌కుమార్, స్మితాంజలి, దాస్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఓఎస్‌డీ ప్రొఫెసర్ రవీంద్రనాథ్